

# ప్రారంభ బాల్య విద్య మరియు సంరక్షణ సేవలలో మీ పిల్లల ధోరణికి మద్దతు ఇవ్వడం

TELUGU

తొలి బాల్య విద్యలో ఒక సానుకూల ప్రారంభం ముఖ్యమైనది. మీరు మరియు మీ కుటుంబం స్వాగతించడం, సురక్షితంగా మరియు మద్దతిచ్చున్నట్లుగా భావించడం ముఖ్యమైనది. సేవలో మొదటి రోజుల్లో మీ చిన్నారి ఇతర చిన్నారులను తెలుసుకోవడం మరియు వారి ఉపాధ్యాయులు, బోధకులు మరియు ఇతర తొలి బాల్య నిపుణులతో సంబంధాన్ని విశ్వసించడం ప్రారంభమవుతుంది.

విక్టోరియన్ తొలి సంవత్సరల అభ్యాసం మరియు అభివృద్ధి చట్రం *(Victorian Early Years Learning and Development Framework)* (VEYLDF) చేత విక్టోరియాలో తొలి బాల్య విద్య మరియు సంరక్షణ సేవలు మార్గదర్శకత్వం వహించబడతాయి. చిన్నారుల ఆస్థిత్వం మరియు వారి కుటుంబం మరియు సాంస్కృతిక చరిత్రలు వారి అభ్యాసం మరియు అభివృద్ధికి రూపు కల్పిస్తాయని బోధకులకు ఈ చట్రం తెలియపరుస్తుంది. చిన్నారుల వారి వినూత్నమైన అస్థిత్వాన్ని నిపుణులు గుర్తించి మరియు గౌరవించినప్పుడు వారు స్వాగతించబడతారు మరియు ఉత్తమంగా నేర్చుకుంటారు'(VEYLDF, 2016, pg. 12). మీకు మరియు మీ చిన్నారులకు వారి నూతన తొలి బాల్య విద్య మరియు సంరక్షణ సేవలో స్థిరపడే వ్యవధి మరియు పునశ్చరణ కాలంలో మద్దతివ్వడానికి బోధకులు అవలంభించే దృక్పథాన్ని ఈ అవగాహన బలపరుస్తుంది.

బోధకులు మరియు కుటుంబాల మధ్య సహకార భాగస్వామ్యాన్ని నాణ్యమైన కార్యక్రమానికి పునాదిగా తొలి బాల్య విద్య మరియు సంరక్షణ సేవలు చూస్తాయి. ముందు నుంచి గౌరవప్రదమైన సంబంధాలు అధిక నాణ్యత సేవకు బలమైన సూచికగా ఉంటాయి. మీ కుటుంబ భాషను ఉపయోగించడాన్ని ప్రోత్సహించాడానికి బోధకులు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతారని మీరు ఆశించవచ్చు.

మీకు సౌకర్యవంతంగా ఉండే భాషలో తదుపరి సమాచారం పొందడానికి మరియు ప్రశ్నలను అడిగే అవకాశం కలిగి ఉండానికి మరియు మీకు తగినంత తెలియచేయడానికి ఖాయం చేయడానికి ఒక టెలిఫోన్ వ్యాఖ్యన సేవల ద్వారా మీకు సమాచార మద్దతును సేవలు అందించగలవు. అదనంగా, ఈ సేవకు తనది అనే భావన మరియు సంబంధాన్ని అభివృద్ధి చేసుకొనే విధంగా మీ చిన్నారికి సహాయపడడానికి కొద్ది కాలంపాటు మీ కుటుంబ భాషను మాట్లాడే ఒక సహాయక కార్యకర్త అందుబాటు ఉండవచ్చును.

నాణ్యమైన తొలి బాల్య విద్య 'పిల్లల అభ్యాసం మరియు అభివృద్ధిపై ప్రాథమిక ప్రభావంగా కుటుంబాలను గుర్తిస్తుంది' (VEYLDF, 2016, pg. 9). తొలి సంవత్సరాల కార్యక్రమంలో కుటుంబ ఉత్పాదకత మరియు ప్రమేయాన్ని విలువైనదిగా బోధకులు భావిస్తారు. ఇది బోధకుల అభ్యాసాన్ని తెలియజేయడమే కాకుండా, చిన్నారులు వారి విద్య మరియు సంరక్షణ పరిసరాలలో మరియు ఇంటి పరిసరాలలో వ్యక్తుల మధ్య విశ్వాసం, భద్రత మరియు సంబంధాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది, అభ్యాస ఫలితాలను మెరుగుపరుస్తుంది. కుటుంబాలు కూడా సేవలో పాలుపంచుకొనేలా మరియు ప్రారంభ సదస్సుల్లో హాజరయ్యేలా ప్రోత్సహిస్తారు. ఇది మీ చిన్నారికి సురక్షితంగా భావించేలా సహాయపడుతుంది మరియు మీరు లేకుండా మీ చిన్నారి ఉన్నప్పుడు సేవలో ఏమి జరుగుతుందో మీకు అర్థం కావడానికి సహాయపడుతుంది.

మీరు మరియు మీ చిన్నారి సేవలతో పరిచయం ఏర్పడేందుకు సహాయపడే పునశ్చరణ ప్రణాళికను మీ తొలి బాల్య సేవ కలిగి ఉంటుంది. ఇందులో ఇవి ఇమిడి ఉంటాయి:

- అధికారికంగా హాజరు ప్రారంభానికి ముందు మీ చిన్నారితో సేవను సందర్శించడం
- మీరు మరియు మీ చిన్నారులు సౌకర్యంగా ఉండేందుకు చిన్న సమావేశాలతో ప్రారంభించి, సుదీర్ఘమైన సమావేశాల వరకు రూపొందించడం.

*fka* Children's Services
18 Harper Street, Abbotsford VIC 3067

03 9428 4471 | fkacs@fka.org.au
www.fka.org.au | Facebook @FKACS

మీ తొలి బాల్య బోధకులు మీతో సమయాన్ని గడుపుతారు మరియు మీ మరియు మీ చిన్నారి గురించి కొన్ని ప్రశ్నలు అడుగుతారు. ఇది వారికి మీ చిన్నారి అవసరాల గురించి మెరుగైన అవగాహనను ఇస్తుంది మరియు మీ చిన్నారికి అభ్యాస అవకాశాలు మరియు సానుకూల ఫలితాలు అత్యధికం చేసే కార్యక్రమాన్ని సృష్టించడానికి వారికి సహాయపడుతుంది.

ఒక తొలి బాల్య సేవల మిమ్మల్ని వారితో పంచుకోవాలని అడిగే సమాచార ఉదాహరణలు ఇవి;

- చిన్నారి ఆరోగ్యం గురించిన సమాచారం - ఇమ్యునైజేషన్ రికార్డులు, వైద్య అవసరాలు, అనారోగ్యం లేదా అలెర్జీలు.
- న్యాపీ మార్చే ప్రాధాన్యతలు, మరుగుదొడ్డి ప్రాధాన్యతలు మరియు ఇంటి అలవాట్లు.
- చిన్నారులు తినే ఆహారం, భోజన సమయం ఆచారాలు/దినచర్యలు.
- చిన్నారుల విశ్రాంతి/నిద్ర అవసరాలు.
  - వారు మంచంపై నిద్రపోతారా, వారికి సొంత పడక ఉందా లేదా కలిసి నిద్రపోతారా?
  - ఏ పాటలు వారికి సౌకర్యంగా ఉంటాయి?
  - వారికి అభిమాన పుస్తకం, ఒక ప్రత్యేకమైన బొమ్మ లేదా దుప్పటి ఉందా?
  - రోజులో వారు సాధారణంగా విశ్రాంతి/నిద్రపోయే సమయాలు ఏమిటి?
- మీ కుటుంబానికి ఏ ఉత్సవాలు మరియు ఆచారాలకు ముఖ్యమైనవి?
- మీరు భాగస్వామ్యం చేసే ఏ ఇతర సమాచారాన్ని అయినా బోధకులు స్వాగతిస్తారు.
- మీ చిన్నారి గురించి బోధకులు తెలుసుకోవాలని మీరు కోరుకొనే సమాచారం మీ చిన్నారిని నిమగ్నం చేయడానికి వారికి సహాయపడుతుంది.

## చిన్నారులు వారి తొలి బాల్య సేవలో స్థిరపడడానికి మద్దతిచ్చే ఇతర మార్గాలు

- సేవలో మీ చిన్నారితో సమయం గడపండి - మీ చిన్నారికి సేవ దినచర్యను వివరించండి, మీ సొంత భాషలో పాటలు పాడడం మరియు కథలు చదవడం, ఆడండి.
- ఇతర చిన్నారులతో సంభాషించడానికి వారికి మద్దతు ఇవ్వండి. ఇతరుల పక్కన వారిని కూర్చుకోవడాన్ని ప్రోత్సహించడం, ఇతర చిన్నారులతో మిమ్మల్ని పరిచయం చేసుకోవడం, కార్యకలాపాలు మరియు ఆటలలో చేరడం ద్వారా ఇది జరగవచ్చు.
- అదే భాష మాట్లాడే ఇతరులు మరియు మీ చిన్నారితో సమయం గడపండి.
- వారు ఏమి అనుభవించారు మరియు భావించారో గురించి మీ చిన్నారితో మాట్లాడండి: వారికి భరోసా ఇచ్చి ప్రోత్సహించండి.
- మీ చిన్నారికి వారి బోధకులు, వారి పేర్లు తెలుసని మరియు ఏదైనా సహాయం అవసరమైతే వారి వద్దకు వెళతారని ఖాయం చేసుకోండి. మీతో వారి బోధకుల పేర్లు చెప్పడం మరియు సహాయం కోసం రోల్ ప్లే చేయడం ఆచరించడానికి వారికి అవకాశం ఇవ్వండి.
- వెళుతున్నప్పుడు ఎప్పుడు గుడ్‌బై చెప్పండి మరియు తరువాత తిరిగి వస్తాననే భరోసాని మీ చిన్నారికి ఇవ్వండి. మీరు వదిలి వెళ్లడానికి ముందు మీ చిన్నారి ఒక బోధకుడు మరియు/లేదా ఇతర చిన్నారులతో వారికి వారుగా నిమగ్నమయ్యేలా సహాయపడడం ఒక మంచి భావన.
- సేవ దినచర్యలు మరియు పర్యావరణం గురించి వాటికి హాజరయ్యే ముందు రాత్రి/ఉదయం చిన్నారులతో చర్చించండి, వారికి ఏవైనా ప్రశ్నలు అడిగే అవకాశం ఇవ్వండి మరియు వారు కలిగి ఉన్న ఏవైనా ఆందోళనలుంటే మీరు ప్రతిస్పందించవచ్చు.
- మీ చిన్నారుల ఉపాధ్యాయులు మరియు బోధకులు సేవలో ఉన్న సమయంలో మీకు మరియు మీ పిల్లలకు మద్దతుగా ఉంటారని గుర్తుంచుకోండి.

**రిఫరెన్సులు**

Department of Education and Training, 2016. *Victorian Early Years Learning and Development Framework*.